News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :303 | ఖమ్మం | బుధవారం,డిసెంబర్ 13, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## టీ.ఎస్.పి.ఎస్.సి ప్రక్షాళనకు సీఎం
# శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశం



సీకే న్యూస్ హైదరాబాద్ :ఉద్యోగ నియామకాలు, ఉద్యోగ ప్రవేశ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న యూపీఎస్సితోపాటు ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరును అధ్యయనం చేసి సవివరమైన నివేదిక సమర్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకాలు, నోటిఫికేషన్లకు సంబంధించి ఈరోజు డా. బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, సీఎం కార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవి గుప్తా, అడిషనల్ డీజీ సీవీ ఆనంద్, టీ.ఎస్.పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి శ్రీమతి అనితారామచంద్రన్, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీమతి టీ.కె. శ్రీదేవి, సిట్ స్పెషల్ అధికారి శ్రీ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, న్యూ ఢిల్లీలోని యూపీఎస్సీతో సహా పలు రాష్ట్రాలకు ఉన్నతాధికారుల బృందాన్ని పంపి అక్కడి నియామకాల ప్రక్రియపై అధ్యయనం చేసి నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలు అత్యంత పారదర్శకతతో చేపట్టేందుకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. టీ.ఎస్.పీ.ఎస్.సి ఛైర్మన్, సభ్యుల నియామకాలకు సుప్రీమ్ కోర్ట్ జారీ చేసిన గైడ్ లైన్స్ కు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఉండే విధంగా తగు మార్గదర్శకాలను రూపొందించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, కావాల్సిన సిబ్బందిని ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# పైసలు కట్టిండ్రా?.. అబ్రకదబ్రేనా?
## భూముల అమ్మకంపై సర్కారు ఆరా!

హెచ్ఎండీఏ ఆస్తులు, భూముల వివరాలివ్వండి

ఓఆర్ఆర్ టెండర్ల కేటాయింపు డీటెయిల్స్ తో రండి

హెచ్ఎండీఏ ఆఫీసర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం!

వివరాలు 2లో..



# నన్ను చూడటానికి ఎవరూ రావొద్దు



- ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశముంది... నా కోసం ఎవరూ ఆసుపత్రికి రావొద్దు: కేసీఆర్
- బాత్రూంలో జారిపడిన కేసీఆర్ కు తుంటి ఎముక మార్పిడి
- యశోదా ఆసుపత్రిలో కోలుకుంటున్న మాజీ సీఎం
- కేసీఆర్ ను పరామర్శించేందుకు భారీగా తరలివస్తున్న వైనం
- తన ఆరోగ్య రీత్యా ఎవరినీ కలవలేనని కేసీఆర్ స్పష్టీకరణ
- ఆరోగ్యవంతుడ్ని అయ్యాక అందరినీ కలుస్తానని వెల్లడి

వివరాలు 2లో..

# హైదరాబాద్ నగరం మరోసారి ‘ది బెస్ట్’ గా నిలిచింది

- ఉత్తమ నగరాల జాబితా విడుదల చేసిన కన్సల్టెన్సీ సంస్థ మెర్సర్
- హైదరాబాదుకు 153వ స్థానం
- భారత్ లో హైదరాబాదే నెంబర్ వన్... తర్వాత స్థానాల్లో పూణే, బెంగళూరు
- హైదరాబాద్ ఈ ఘనత సాధించడం ఆరోసారి అని కేటీఆర్ వెల్లడి



వివరాలు 2లో..

# పౌరసరఫరాలశాఖ రూ. 56 వేల కోట్ల నష్టంలో ఉంది..
## త్వరలోనే గ్యాస్ సిలిండర్ హామీ నిలబెట్టుకుంటాం:



- గత పాలకుల తప్పిదాలతో పౌరసరఫరాలశాఖ నష్టంలో కూరుకుపోయిందన్న మంత్రి
- పేదలకు నాణ్యమైన బియ్యం అందిస్తామన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- మరో వంద రోజుల్లో రూ. 500కే గ్యాస్ సిలిండర్
- రాష్ట్రంలోని అన్ని శాఖల పరిస్థితీ ఆందోళనకరంగానే ఉందన్న మంత్రి

వివరాలు 2లో..

# కిక్కు దిగాలి
## తెలంగాణలో లక్ష బెల్ట్ షాపులు క్లోజ్



సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయాలే దిశగా అడుగులు వేస్తుంది. బెల్ట్ షాపులను క్లోజ్ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్రామాల్లోని బెల్ట్ షాపులతో యువత మద్యానికి బానిస అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని బెల్ట్ షాపుల క్లోజ్ కు ప్రణాళికలు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని

వివరాలు 2లో..

# మగధీర సినిమాలోలాగా
## అందరినీ చంపి నేను చస్తా




వందలకొద్దీ బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని రాకేశ్ రెడ్డి వెల్లడి

ఆర్మూర్ లో ఇకపై ఎలాంటి అక్రమాలు జరగనివ్వనన్న ఎమ్మెల్యే

చీకటి దొంగల ఆటలిక చెల్లవని హెచ్చరిక

వివరాలు 2లో..


సీకే న్యూస్ హైదరాబాద్ :ఆర్మూర్ నియోజకవర్గంలో ఇకపై ఎలాంటి అక్రమాలు జరగనివ్వనని బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. చీకటి దొంగలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తాను ఎవరికీ భయపడనని తేల్చి చెప్పారు. వారం రోజుల వ్యవధిలో తనకు వందలాదిగా బెదిరింపు కాల్స్ వస్తున్నాయని మీడియాకు తెలిపారు. తన అంతు చూస్తామని,

# కొండెక్కిన వెల్లుల్లి ధర.. కిలో రూ.400 పైకి..!

ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న వెల్లుల్లి పంట

కొత్త పంట రావడానికి మరింత సమయం

దీంతో రేట్లు పెరుగుతున్నాయని వ్యాపారుల వెల్లడి



సీకే న్యూస్ హైదరాబాద్ :దేశంలో ఇటీవలి వర్షాలకు వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. దీంతో ఉల్లి ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరగా.. ఇప్పుడు వెల్లుల్లి ధరలు కూడా కొండెక్కాయి. మార్కెట్లో ప్రస్తుతం కిలో వెల్లుల్లి ధర రూ.400 పైనే ఉంది. వంటల్లో నిత్యం వాడే ఉల్లి, వెల్లుల్లి ధరలు పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందేమోననే

వివరాలు 2లో..

# నన్ను చూడటానికి ఎవరూ రావొద్దు

**హైదరాబాద్** :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాత్రూంలో జారిపడడంతో వైద్యులు ఆయనకు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోని యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత కొన్నిరోజు లుగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు యశోదా ఆసుపత్రికి వెళ్లి కేసీఆర్ ను పరామర్శిస్తున్నారు. అటు, బీఆర్ఎస్ మద్దతుదారులు, కేసీఆర్ అభిమానులు కూడా ఆసుపత్రి వద్దకు పెద్ద ఎత్తున తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కేసీఆర్ ఓ వీడియో సందేశం వెలువరించారు. తనను కలిసేందుకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎక్కువమందిని కలవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారని, అందుకే తన ఆరోగ్యం దృష్ట్యా మరో 10 రోజుల వరకు ఎవరూ రావొద్దని కోరారు. "అనుకోకుండా జరిగిన ప్రమాదం వల్ల నేను యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాను. అయితే వైద్య బృందం నన్ను హెచ్చరించింది. ఇన్ఫెక్షన్లు వస్తే సమస్య మరింత తీవ్రమవుతుందని డాక్టర్లు తెలిపారు. ఇన్ఫెక్షన్ల వల్ల ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు వస్తాయని, నెలల తరబడి బయటికి పోలేరని వారు చెబుతున్నారు. ఈ విషయాన్ని నా మద్దతుదారులందరూ గమనించాలి.

మీ అభిమానానికి చేతులెత్తి దండం పెడుతున్నా. మీరందరూ బాధపకుండా, మీ మీ స్వస్థలాలకు పోవాలి. రాష్ట్ర ప్రజలందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నా... ఇంకో 10 రోజుల వరకు ఎవరూ తరలి రావొద్దు. ఆసుపత్రిలో ఇతర పేషెంట్లు కూడా ఉంటారు... వారికి కూడా మనం ఇబ్బంది కలిగించకూడదు. ఇక్కడున్న వందలామంది పేషెంట్ల క్షేమం కూడా మనకు ముఖ్యం. నేను ఆరోగ్యవంతుడ్నయ్యాక అందరినీ కలుస్తాను... ఎలాగూ నేను ప్రజల మధ్యలోనే ఉంటాను కాబట్టి, మళ్లీ మనందరం కలుసుకుందాం. దయచేసి నా విజ్ఞప్తిని మన్నించి మీరందరూ మీ ఇళ్లకు వెళ్లిపోండి. నా విజ్ఞప్తిని మీరు తప్పకుండా మన్నిస్తారని ఆశిస్తున్నాను" అంటూ కేసీఆర్ చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

ఈ సందేశం వెలువరిస్తున్న సమయంలో ఓ దశలో కేసీఆర్ భావోద్వేగాలకు లోనయ్యారు. దుఃఖం వల్ల మాట రాకపోవడంతో కొద్దిగా ఇబ్బందిపడ్డారు. ఈ మేరకు వీడియోలో కనిపించింది.

# పైసలు కట్టిండ్రా?.. అబ్రకదబ్రేనా?

హైదరాబాద్: కోకాపేటలో రూ. 100 కోట్లకు ఎకరం.. బుద్వేల్ లో జోరుగా డిమాండ్.. రియల్ ఎస్టేట్ రంగం రంకెలేస్తూ దూసుకెళ్తోంది అంటూ గత పాలకులు చెప్పిన మాటలు కరెక్టేనా..? ఇంతకు భూములు తీసుకున్న వారు పైసలు కట్టారా లేదా..? అంతా భజగోవిందం బభ్రాజమానమేనా? అనే అనుమానాలు చాలా మందికి ఉన్నాయి. భూములు కొనుగోలు చేసిన వారు ఎంత మొత్తం చెల్లించాల్సి ఉంది.. నిర్ణీత ప్రదేశంలో డబ్బులు చెల్లించకుండానే ఏమైనా నిర్మాణాలు చేపట్టారా..? అనే అంశాలపై సర్కారు లోతుగా ఆరా తీస్తున్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగారు హెచ్ఎండీఏ అధికారులు. తమ పరిధిలో వేలం వేసిన భూములు తద్వారా వచ్చిన ఆదాయం. కోర్టులకు వెళ్లిన రియల్ ఎస్టేట్ సంస్థలు.. ప్రస్తుతం ఆ కేసు ఏ దశలో ఉన్నది.. ఎన్ని డబ్బులు కట్టారు..? కోర్టును ఎందుకు ఆశ్రయించారు. సదరు సంస్థ ఎవరిది..? వెనుక ఎవరున్నారు..? తదితర అంశాలపై అధికారులను వివరణ కోరినట్టు సమాచారం. రకరకాల అభివృద్ధి పేరిట నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రైతుల నుంచి సేకరించిన భూములెన్ని..? అందులో ఏమైనా చిక్కుముడులున్నా యా..? అనే అంశాలపైనా అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

**ఓఆర్ఆర్ పై స్పెషల్ ఫోకస్**

సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ హోదాలో ఓఆర్ఆర్ లీజును తప్పుపట్టారు. తక్కువ లీజుకు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై ఆర్టీఐ కింద సమాచారం తెప్పించుకొని మీడియాకు బహిర్గతం చేశారు. ప్రస్తుతం కూడా ఓఆర్ఆర్ లీజు, పేమెంట్, అగ్రిమెంట్లకు సంబంధించిన వివరాలతో కూడిన ఫైలును హెచ్ఎండీఏ సిద్ధం చేస్తోంది. దీనిని సీఎం ముందు ఉంచేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

**వాట్ నెక్స్ట్**

సీఎం రేవంత్ రెడ్డి భూముల అమ్మకం, ఓఆర్ఆర్ లీజు తదితర అంశాలపై ఎలాంటి స్టాండ్ తీసుకోబోతున్నారు? బకాయిపడ్డ బడా సంస్థల నుంచి డబ్బులు వసూలు చేస్తారా..? లేదా టెన్యూర్ పూర్తయిన భూములను రద్దు చేసి మళ్లీ టెండర్లు నిర్వహిస్తారా.? అన్నది ఆసక్తికరంత మారింది. కోర్టును ఆశ్రయించిన వారి విషయంలో ఎలాంటి స్టాండ్ తీసుకోబోతున్నారనేది చర్చనీయాంశంగా మారింది.

# కిక్కు దిగాలి తెలంగాణలో లక్ష బెల్ట్ షాపులు క్లోజ్

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల ముందు కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పొందుపరిచింది. మేనిఫెస్టోలో పెట్టినట్లుగానే రాష్ట్రంలో బెల్ట్ షాపులను క్లోజ్ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది.

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 2 వేల 620 వైన్స్ లు ఉన్నాయి వైన్స్ షాపులకు అనుబంధంగా గ్రామాల్లో లక్షకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయి. తెలంగాణలో మొత్తం12 వేల 769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో 6 నుంచి 10 కి పైగా బెల్ట్ షాపులున్నాయి. ఈ లెక్కన యావరేజ్ గా చూస్తే రాష్ట్రంలో లక్ష 10 వేలకు పైగా బెల్ట్ షాపులన్నాయి. 24 గంటల పాటు బెల్ట్ షాపుల్లో లిక్కర్ ను అమ్ముతుండటం,

రాష్ట్రంలోని యువత ఎక్కువగా మద్యానికి బానిసగా మారటం, అనాధికారికంగా బెల్ట్ షాపు యాజమానులు దందా చేస్తున్నారన్న ఆరోపణలతో బెల్ట్ షాపులు క్లోజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బెల్ట్ షాపు లు క్లోజ్ చేయకుంటే వారిపై కేసులు పెట్టేలా ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తుంది. లిక్కర్?సేల్స్?ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.36 వేల కోట్ల ఆదాయం వస్తోంది.

ఇటీవల ఎన్నికల కోడ్?వల్ల బెల్టుషాపులు బంద్‌చేశారు. కొత్త లైసెన్సీల వ్యాపారం డిసెంబర్1 నుంచి మొదలైంది. కాబట్టి మళ్లీ కొత్తగా బెల్టుషాపులతో అగ్రిమెంట్లు జరుగుతున్నాయి. హోల్?సేల్, రిటైల్‌పేరుతో రెండు రకాల లిక్కర్‌దందా నడుస్తోంది. గ్రామాల్లో బెల్టుషాపులు తీసేస్తే ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.16 వేల కోట్ల ఆదాయం తగ్గొచ్చని ఎక్సైజ్?శాఖ అంచానా వేస్తుంది.

# హైదరాబాద్ నగరం మరోసారి ‘ది బెస్ట్’ గా నిలిచింది

:అమెరికాకు చెందిన కన్సల్టెన్సీ, ఆర్థిక సేవల సంస్థ ‘మెర్సర్’ తాజాగా ఉత్తమ జీవన ప్రమాణాలతో కూడిన ప్రపంచ నగరాల ర్యాంకింగ్ ను విడుదల చేసింది. ఈ జాబితాలో హైదరాబాదుకు 153వ స్థానం దక్కగా, పూణే 154వ స్థానంలోనూ, బెంగళూరు 156వ స్థానంలోనూ ఉన్నాయి. భారత్ నుంచి ఈ మూడు నగరాలకే ‘మెర్సర్’ జాబితాలో చోటు లభించింది. దీనిపై తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. భారత్ లో మరోసారి హైదరాబాద్ నగరమే ది బెస్ట్ సిటీగా నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. 2015 నుంచి భారత్ లో అత్యుత్తమ నగరంగా నిలవడం హైదరాబాద్ కు ఇది ఆరోసారి అని కేటీఆర్ వెల్లడించారు. హైదరాబాదీలకు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. కాగా, మెర్సర్ జాబితాలో చెన్నై 161వ స్థానంలో

ఉండగా... ముంబయి 164, కోల్ కతా 170, ఢిల్లీ 172వ ర్యాంకును పొందాయి. ఇక, ఆస్ట్రియా రాజధాని వియన్నా జీవన ప్రమాణాల పరంగా అత్యుత్తమ నగరం అని ‘మెర్సర్’ పేర్కొంది. వియన్నాకు నెంబర్ వన్ ర్యాంకును కేటాయించింది. ఈ జాబితాలో స్విట్జర్లాండ్ నగరం జ్యూరిచ్ కు రెండో స్థానం, న్యూజిలాండ్ నగరం ఆక్లాండ్ కు మూడో స్థానం లభించాయి. అత్యంత దారుణమైన నగరాలుగా ఎన్ జమేనా (చాద్), బెంగుయి (సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్), ఖర్టూమ్ (సూడాన్) ర్యాంకింగ్ లో అట్టడుగున నిలిచాయి.

# పౌరసరఫరాలశాఖ రూ. 56 వేల కోట్ల నష్టంలో ఉంది..

తెలంగాణ పౌరసరఫరాలశాఖ రూ. 56 వేల కోట్ల నష్టంలో ఉందని ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ నష్టానికి గత పాలకుల తప్పిదాలే కారణమని విమర్శించారు. తన శాఖపై హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పేదలకు నాణ్యమైన బియ్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పౌరసరఫరాలశాఖ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. 12 శాతం మంది వినియోగదారులు రేషన్‌కార్డులు ఉపయోగించలేదని, రేషన్ బియ్యాన్ని కొందరు పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న మనిషికి ఆరు కేజీల బియ్యంలో 5 కేజీలు కేంద్రమే ఇస్తోందని, రాష్ట్రం ఇచ్చే కిలో బియ్యం నాణ్యత మరింత పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లబ్ధిదారులకు తినగలిగే బియ్యం ఇవ్వాలన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బోల్డన్ని లోపాలు ఉన్నాయని, ఉన్న రేషన్‌కార్డుదారుల్లో 89 శాతానికి మించి ఎవరూ బియ్యం తీసుకోలేదని పేర్కొన్నారు. కొత్త రేషన్‌కార్డుల డిమాండ్ ఉందని, వెంటనే ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రాష్ట్రంలో అన్ని శాఖల్లోనూ ఆర్థిక పరిస్థితి ఏమంత బాగోలేదని మంత్రి తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో ఒకటైన రూ. 500కే గ్యాస్ సిలిండర్ హామీని 100 రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు.

# కొండెక్కిన వెల్లుల్లి ధర.. కిలో రూ.400 పైకి..!

- మొదటి పేజి తరువాయి

ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాలకు వెల్లుల్లి పంట నీట మునగడం, మార్కెట్లో నిల్వలు తగ్గుతుండడం వల్లే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. కొత్త పంట మార్కెట్ కు చేరడానికి బాగా ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఉల్లి, వెల్లుల్లి ఎక్కువగా పండించే మహారాష్ట్రలోని నాసిక్, పూణే ప్రాంతాలలో ఇటీవల భారీ వర్షాలు కురిశాయి. దీంతో వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఉల్లి, వెల్లుల్లి దిగుబడి భారీగా పడిపోయింది. దీంతో వ్యాపారులు ప్రస్తుతం గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ల నుంచి వెల్లుల్లి దిగుమతి చేసుకుంటున్నారు. మరో మూడు నెలల దాకా ఇవే ధరలు కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

# మగధీర సినిమాలోలాగా అందరినీ చంపి నేను చస్తా

- మొదటి పేజి తరువాయి

చంపేస్తామని విదేశాల నుంచి ఫోన్ చేసి బెదిరిస్తున్నారని చెప్పారు. అయితే, తనను చంపడం వీళ్ల వల్ల కాదని, తనను పుట్టించిన భగవంతుడికి మాత్రమే సాధ్యమని అన్నారు. అవసరమైతే మగధీర సినిమాలో రామ్ చరణ్ లా అందరినీ చంపాకే తాను చస్తానని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అక్రమాలను ఒక్కొక్కటిగా బయటపెడతానని ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి చెప్పారు. అక్రమ మైనింగ్ వ్యవహారంపై విచారణ జరిపించాలని ఇప్పటికే సీబీఐని కోరామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేఖ వస్తే పరిశీలిస్తామని సీబీఐ డైరెక్టర్ చెప్పారన్నారు. ఈ విషయంపై త్వరలోనే రాష్ట్ర హోంమంత్రి, సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి చెప్పారు. బెదిరింపు కాల్స్ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి వివరాలు అడగ్గానే తప్పిదాలు కప్పిపుచ్చుకోవడానికే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేశారు: బల్మూరి వెంకట్

**టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీకేజీలపై 48 గంటల్లో వివరణ ఇవ్వాలని సీఎం ఆదేశించారన్న బల్మూరి వెంకట్**

**అందుకే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేశారని విమర్శలు**

**టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తానని మాట ఇచ్చారని వెల్లడి**



టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీకేజీలపై నలభై ఎనిమిది గంటల్లో వివరణ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగారని, దీంతో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి తన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి రాజీనామా చేశారని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... నిరుద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు పేపర్ లీకవుతున్నాయని మొరపెట్టుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తానని మాట ఇచ్చారని, దానిని నిలబెట్టుకుంటారన్నారు. టీఎస్పీఎస్సీ ప్రక్షాళనపై ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం నిరుద్యోగులకు భరోసాని ఇస్తుందని చెప్పారు. టీఎస్పీఎస్సీ విషయంలో ముఖ్యమంత్రి కలిపించిన భరోసాకి విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న భర్తీలను నిరుద్యోగులతో భర్తీ చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భావిస్తున్నామన్నారు. నిరుద్యోగులకి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎన్ఎస్‌యూఐ పని చేస్తుందని వెల్లడించారు. సీఎం సమక్షంలో టీఎస్పీఎస్సీ నిరుద్యోగులకు న్యాయంచేసే దిశగా పని చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేసీఆర్‌ను పరామర్శించిన అక్బరుద్దీన్ ఒవైసీ

**బాత్రూంలో కాలు జారి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్**

**కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షించిన అక్బరుద్దీన్**

**డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్న మజ్లిస్ లీడర్**

కొన్ని రోజుల క్రితం బాత్రూంలో జారిపడటంతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను మజ్లిస్ పార్టీ నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ పరామర్శించారు. ఆయన ఆసుపత్రికి వెళ్లి కేసీఆర్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని అక్బరుద్దీన్ ఆకాంక్షించారు.

ఇక కేసీఆర్‌ను పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పరామర్శిస్తున్నారు. రేవంత్ రెడ్డి, చిరంజీవి, మల్లు భట్టి విక్రమార్క, చంద్రబాబు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు తదితరులు పరామర్శించారు. కేసీఆర్‌కు హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ జరిగింది

## క్రీడలు అంటే నాకు మక్కువ....ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండలం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర తొమ్మిదవ బాలుర స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమనికి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.. ముందుగా విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం క్రీడాకారులను కలిసి అభినందనలు తెలిపి విద్యార్థులతో కబడ్డీ,వాలీబాల్ గేమ్స్ ఆడారు.అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు,ఉపాధ్యాయులు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి మెమోంటో అందజేసీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు..

## పూజకు హాజరైన రాంబాబు నాయక్



సి కే న్యూస్, చివ్వేంల,12 డిసెంబర్,చివ్వేంల : మండల కేంద్రంలోని మూన్య నాయక్ తండా (పీక్ల నాయక్ తండ) లో బానోత్ రవి నాయక్ ఇంట్లో జరిగిన శ్రీ అభయాంజనేయ స్వామి అభిషేక కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ నేనావాత్ రాంబాబు నాయక్ హాజరైనారు . మాల ధారణ ఎంతో పవిత్రమైనదని, కార్తీకమాసంలో మాలాధారణ చేయడం వలన ఆధ్యాత్మిక విషయాలతో పాటు జ్ఞానం, సమాజానికి మంచి చెయ్యాలన్న ఆలోచన కూడా వస్తుందని అన్నారు. మున్యా నాయక్ తండలో ప్రతి సంవత్సరం మాలాధారణ స్వాముల పెరుగుతున్నారని, అందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే అందరికీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు. అనంతరం స్వాములు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో %ూ×దీూ% రాష్ట్ర సెక్రటేరియట్ బానోతు సురేష్ నాయక్, %ు+ూ% రాష్ట్ర కమిటీ మెంబెర్ బానోత్ రాజేందర్ నాయక్, స్థానిక వార్డు మెంబర్ భానోతు నరేష్ నాయక్, స్వాములు రవి నాయక్, హుస్సేన్ నాయక్, బాలు నాయక్, నాగ నాయక్, మోతిలాల్ నాయక్, రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

## భగవంతుని ఆశీస్సులతో శ్రీరాముని గుడి నిర్మాణాన్ని చేపట్టిన.

- గంధమల్ల బాలయ్య. మల్లమ్మ.
- కుటుంబ సభ్యులు.




సి కే న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. లింగరాజుపల్లి గ్రామంలో నూతనంగా. శ్రీ సీత శ్రీరాముల వారి గుడి నిర్మాణము సొంత నిధులతో గంధమల్ల బాలయ్య మల్లమ్మ కుటుంబ సభ్యులు నిర్మాణం పనులు చేపట్టినారు వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని గుడి నిర్మాణం పూర్తిగ అవ్వాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగవద్దని గ్రామ ప్రజలు భగవంతుని ప్రార్థిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే కు ఘన సన్మానం ...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం వైఎస్ఎన్ గార్డెన్స్ లో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సోమవారం రోజున ఘనంగా సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు. ఆలేరులోని మేజర్ సమస్యలైన ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు, రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణము, 100పడకల ఆసుపత్రి, పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణము తదితర సమస్యలను వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించారని ఎమ్మెల్యేను వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో- కన్వీనర్లు ఎండి సలీం, రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, బెజాడి కుమార్ కెమిడీ ఉప్పలయ్య, పద్మ సుదర్శన్, బి ఆంజనేయులు, కళ్లేపు అడవయ్య, నమిలే అంజిబాబు,గ్యార నరేష్, తుంగ కుమార్,జూకంటి పౌలు, సముద్రాల సత్యం, బాంబే రవి, అశోక్, వెంకటేష్ మంచన మల్లేశం,కుమార స్వామి,చింతకింది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండల అధికారులతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమీక్ష సమావేశం





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12 :యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ అధికారులు అందరూ కలసి మెలిసి ఇష్టం తో విధులు నిర్వహించి మండల అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు.మండలంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అనంతరం మండలంలో ఉన్న అధికారులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి సన్మానించారు.ఈ సందర్భంగా గుండాల ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ బాబు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు పలు అభివృద్ధి పనులను చేపట్టలని కోరుతూ మెమోరాండం అందజేశారు.

## చేయూత ఫౌండషన్ వారి ఆధ్వర్యంలో సఖి కేంద్రం సిబ్బందితో మహిళల.బాలికల హక్కులు చట్టాలు పై అవగాహన సదస్సు



సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్ 12.వెంకటాపురం మండలంలోని కేజీబీవీ స్కూల్లో మహిళల %ు%బాలికల హక్కులు %ు% చట్టాలపైన అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సఖి లీగల్ కౌన్సిలర్ ప్రణయ్ ప్రసాద్ లాయర్ మాట్లాడుతూ బాలల యొక్క హక్కుల గురించి మరియు ఫోక్స్ చట్టాల గురించి వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు సమస్య ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 181 గురించి వివరించడం జరిగింది.పిల్లలు ఎవరైనా సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి బంధువులు గాని చుట్టుపక్కలగానే ఎవరైనా పిల్లలను ఇబ్బంది పెడితే సఖి కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం ఇవ్వవలసిందిగా సఖి లీగల్ అడ్వకేట్ ప్రణయ్ ప్రసాద్ పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అనంతరం జడ్పిటిసి చేతుల మీదుగా సఖి పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ , జడ్పిటిసి పాయం రమణ, హెచ్ఎం సునీత సఖి సిబ్బంది లీగల్ కౌన్సిలర్ ప్రణయ్ ప్రసాద్ సైకో సోషల్ కౌన్సిలర్ కల్పనా కేసు వర్కర్ మౌనిక తదితరులు పాలొగొన్నారు

# ఆలేరులో అన్ని డిపోల డీలక్స్ బస్సులు ఆపాలి....





- ఆపని ఎడల డైవర్లు,కండక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం....
- బిజెపి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పసుపునూరి వీరేశం డిమాండ్...

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12:ఆలేరులో అన్ని డిపోల డీలక్స్ బస్సులు ఆపాలని ఆపని ఎడల డైవర్లు,కండక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బిజెపి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో 2020 సంవత్సరంలో ఆలేరులో డీలక్స్ బస్సులు హాల్టింగ్ ఎత్తివేసినప్పుడు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించిన సందర్భంగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ వరంగల్ రీజినల్ కి సంబంధించిన 40 డీలక్స్ బస్సులు ఆలేరులో ఆపుతామని చెప్పి మాకు రాతపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగినది.కానీ ఈ మధ్యన డీలక్స్ బస్సులకు సంబంధించిన డ్రైవర్ కండక్టర్లు ప్రక్క దారి పట్టించి ఆలేరులో ఆపకుండా బైపాస్ రోడ్డు నుండి వెళుతున్నారు.రీజినల్ మేనేజర్ మరియు డిఎం ల ఆదేశాలను డ్రైవర్లు ఉల్లంఘించి ఆలేరులో ఆపకుండా వెళుృచున్నారు.కావున డీలక్స్ బస్సుల డ్రైవర్ కండక్టర్లపై కన్జ్యూమర్ ఫోరంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారన్నారు.అదేవిధంగా ఇటీవల ఏర్పడిన కొత్త ప్రభుత్వం మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించిన సందర్భంగా బస్సులలో మహిళలతో బస్సులు నిండిపోతున్న సందర్భంగా పురుషులకు సీట్లు దొరకడం లేదు అసలే బస్సులు సరిపోను లేక క్రొత్త విధానం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కావున సంబంధిత అధికారులు ప్రయాణికులకు సరిపోను బస్సుల సంఖ్య పెంచి చర్యలు తీసుకోవాలని పసుపు నూరి వీరేశం డిమాండ్ చేసినారు.వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వరంగల్ రీజియన్ లో ఉండే అన్ని డిపోల మేనేజర్ల కి మరియు డ్రైవర్ కండక్టర్లకు ఆలేరులో డీలక్స్ బస్సులు ఆపడానికి ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేయుచున్నాము లేని పక్షంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో మళ్లీ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాము.ఆపని ఎడల డైవర్ లు కండక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ను కలిసి రంగారెడ్డి జిల్లా కారోబార్ మరియు బిల్ కలెక్టర్లు





శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 12:(సి కే న్యూస్ )తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు కారోబార్ మరియు బిల్ కలెక్టర్ వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గారిని ఈరోజు కలవడం జరిగింది సిబ్బంది సమస్యలపై మాట్లాడగా ఆమె స్పందించి త్వరలో మీ సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేసినారు రాష్ట్ర కమిటీ మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే జంగయ్య కాజా పాషా పాల్గొన్నారు

## పార్లమెంట్ చట్టం అమలుకు ప్రత్యేక కమిషన్ నియమించాలి...

- వలస గిరిజనేతరులని మైదాన ప్రాంతానికి తరలించాలి...
- జిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ...



సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్ 12 :ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం లోని ఆర్ఎంబి భవనం ఆవరణంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం మట్టి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వనా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ పాల్గొని మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ భూభాగంలో పార్లమెంటు రూపొందించిన,1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రత్యేక కమిషన్ తో ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,5షెడ్యూల్ ఏరియాలో కి వలస గిరిజనేతరులు వచ్చి 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తూ బహుళ అంతస్తు నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ అధికారులు దిక్కులు చూస్తున్నారు తప్ప చర్యలు మాత్రం చెప్పట్టడం లేదని ఆయన అధికారుల పై మండిపడ్డారు,శ్రీ కోనేరు రంగారావు గారి కమిటీ సిఫార్సులు ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించార, స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ కూడా ఆదివాసులు బ్రతుకులు మాత్రం మారడం లేదని,ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ ఆదివాసి చట్టాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని,ఆదివాసీల ను అడ్డం పెట్టుకొని వలస గిరిజనేతరులు భూములు క్రయ విక్రయాలు చేస్తున్నారని అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు,1/70 చట్టం పూర్తి స్థాయిలో అమలుకు ప్రత్యేక జట్టుతో కూడిన కమిషన్ నియమించి,ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలని,ఏజెన్సీ ప్రాంతం నుండి వలస గిరిజనేతర్లను మైదాన ప్రాంతాలకి తరలించాలని,లేనిపక్షంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమ ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వ అధికారులని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆనంద్ రావు,గోపాల్,బుచన్న,సమ్మయ్య,తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్మించటమే కామ్రేడ్ చంద్రరావుకు మనమిచ్చే ఘన నివాళి...

- సిపిఎం జిల్లా కార్యదర్శి కనకయ్య..
- ఎవరు అధికారంలో ఉన్న ప్రజల పక్షాన పోరాడుతాం.
- గోదావరి ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపించాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.
- ఘనంగా అమరజీవి కామ్రేడ్ బండారు చంద్రరావు 38వ వర్ధంతి సభ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 12,** గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే అమరజీవి కామ్రేడ్ బండారు చంద్రరావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరు అమరజీవి కామ్రేడ్ బండారు చంద్రరావు 38వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన వహించారు . ముందుగా బండారు చంద్రరావు స్తూపం వద్ద జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆవిష్కరించారు. చందర్ రావు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిఎస్ శంకర్రావు, బి బి జి తిలక్, ఎం.వి.ఎస్ నారాయణ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం డివిజన్ లో ఆదివాసీలు, ఇతర శ్రామిక ప్రజల హక్కుల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ధన్యజీవి కామ్రేడ్ బండారు చంద్రరావు అని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో 8 సార్లు సిపిఎం గెలుపొందిందని సిపిఎం ప్రజాప్రతినిధులు కృషి ఫలితంగానే మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధికి నోచుకున్నాయని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిపిఎం ఓడీన, ఓటింగ్ శాతం తగ్గిన కృంగిపోయేది లేదని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాటం నిర్వహించడం ద్వారానే ఎర్రజెండాను ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ లు మాట్లాడుతూ అధికారంలో ఎవరు ఉన్న ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా మంత్రులు భద్రాచలం వచ్చిన సందర్భంలో భద్రాచలం ప్రజల ఆకాంక్షకు అనుకూలంగా మాట్లాడకపోవటం ఇబ్బంది కలిగిందని, అయినా ఎన్నికల సమయంలో వివిధ సభలలో వారు వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని, ప్రధానంగా గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణం రక్షణకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన అన్నారు. రామాలయం అభివృద్ధి భద్రాచలం పట్టణ అభివృద్ధికి నేడు ఎన్నికైన ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో సాగు నీరు త్రాగునీరు సమస్యలు పరిష్కారానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి. వెంకటరెడ్డి బండారు శరత్ బాబు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, తదితరులు పాల్గొన్నారు..

## ఆలేరులో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం......



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12:**ఆలేరు మున్సిపల్ పరిధిలో ఆలేరు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు అధ్యక్షతన టీఎన్జీవో భవనంలో మంగళవారం రోజున తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (%బూ్రా= ్రాూ%) సర్వసభ్య సమావేశంజరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతూ... తేదీ 12-12 -23 నాటి వరకు కూడా ,అనేక జిల్లాల విశ్రాంత ఉద్యోగుల పెన్షన్లు మంజూరి కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పెన్షనర్లకు నూతన ప్రభుత్వమైన సకాలంలో పెన్షన్లు మంజూరు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.దాదాపు 30,35 సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వానికి సేవలు చేసిన (ఉద్యోగులు) నేటి విశ్రాంతి ఉద్యోగులుగా అనేక బాధలు పడుతున్నారు.పదవి విరమణ పొందిన బకాయిలు నెలల కొద్ది మంజూరి కాక అప్పులు చేస్తున్నారు.ఆరోగ్య పరిస్థితులు బాగా లేక, దవాఖానాల్లో ఈహెచ్ఎస్ కార్డులు పనిచేయక ,చేతిలో డబ్బులు లేక ఇబ్బందుల్లో ఉన్నారు.17వ డిసెంబర్ 23 నాడు( %ణూ.చీఝఝతీఝ జీఝఝత్అ%)"పెన్షనర్స్ డే "భువనగిరి లో నిర్వహిస్తున్నందున,పెన్షనర్లు పెద్ద ఎత్తున హాజరై,విజయవంతం చేయాలని,పెన్షనర్లకు విజ్ఞప్తి చేశారు.పెన్షనర్ల సమస్యలను నూతన ప్రభుత్వం,కనీసం అవగాహన చేసుకుని వారికి సహాయ సహకారాలు అందించాలని ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పోతుగంటి రాజయ్య ,వి.యాదగిరి ,పి.శంకర్ రెడ్డి,ఎం.బాలేశ్వర్,కే.రమేష్ బాబు,జి లక్ష్మీనారాయణ,వై.బుగ్గయ్య యాకుబ్ పాష,డి. ఆగయ్య,సి.వి.రామనర్సయ్య,జి.రామచంద్రయ్య ,డి. నరసయ్య,, సుధాకర్ రెడ్డి, కే.అంజయ్య,ఎం.డి. అలీముద్దీన్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్స్ సందర్శించిన అదనపు కలెక్టర్





**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్ డిసెంబర్ 12 :**ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండలం లోని రాష్ట్రంలో ఎన్నికల జాతర శాసనసభ ఎన్నికలతో మొదలైంది శాసన సభ పర్వం ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలు అవుతోంది, మంగళవారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ వెంకటాపురం మండలంలోని అలుబాక, తిప్పాపురం, బోదాపురం.ముత్తారం, పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. అనంతరం జెడ్పి హెచ్ ఎస్ అలుబాక లోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులను వారి ఆహారం, పరిశుభ్రత, గురించి జాగ్రత్తలు చూసించారు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని, విద్య పట్ల తగు జాగ్రత్త పాటించాలని, విద్యార్థులకు మెను ప్రకారం ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం పై దృష్టి పెట్టి, తల్లిదండ్రులు ను సంప్రదించాలని, సరైన కారణాలు తెలుకొనపిల్లలను పంపాలన్నారు.అదేవిదంగా ప్రతి రోజు పాఠశాలకు క్రమం తప్ప కుండా వచ్చే విదంగా చూడాలని చూసించారు. ఈకార్యక్రమంలో మండల తహసీల్దార్సమ్మయ్య, ఎంపిడివో అడ్డురి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలి....





- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12:**ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తహసిల్దారులను ఆదేశించారు.మంగళవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాల్లో తాసిల్దారులతో సమావేశమై ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షిస్తూ....జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు,ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో ఈనెల 20 వ తేదీ నుండి ఆన్లైన్లో సవరించాలని అధికారులను ఆదేశించారు.చనిపోయిన ఓటర్లు ఉంటే వారి కుటుంబ సభ్యుల నుండి డూప్లికేట్ ఓటరు అయితే సంబంధిత ఓటరు నుండి దరఖాస్తులు పొందాలని, వంద సంవత్సరాలు పైబడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో విచారించాలని, ఫోటో సరిగా లేకున్నా ఇంటి అడ్రస్ తప్పు ఉన్నా,కొత్త ఓటరుగా 30 సంవత్సరాల పైబడిన వారిని పాత పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడైనా ఓటు ఉందా అని విచారించాలని, ఫారం -8 ద్వారా దరఖాస్తు చేయించాలని తెలిపారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. పాత భవనాలలో కొనసాగే పోలింగ్ కేంద్రాలను మార్చేందుకు,పోలింగ్ కేంద్రాల పేర్లు తప్పొప్పులు సరిచేసేందుకు, ఒకే లొకేషన్ లో అధిక పోలింగ్ కేంద్రాలు ఉంటే ప్రత్యామ్నాయ కేంద్రాల ఏర్పాటు చేయడం, 1400 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలకు వేరొక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా బూత్ లెవెల్ అధికారి ఉండాలని, ఏదైనా పోలింగ్ కేంద్రంలో లేకపోతే వెంటనే నియమించాలని,బూత్ లెవెల్ అధికారులకు తప్పనిసరిగా బిఎల్ఓ యాప్ పై సరైన అవగాహన ఉండాలని తెలిపారు.కొత్త బూత్ లెవల్ అధికారిని నియమిస్తే అతనిని %జు=మీ% డేటాలో అప్ లోడ్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, వివిధ మండలాల తహసిల్దారులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ మొబైల్ టెస్టింగ్ వ్యాన్ ప్రారంభించిన కలెక్టర్






**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12 :**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మొబైల్ మెడికేర్ యూనిట్ " నిర్వహిస్తున్న కార్యక్రమానికి రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీకి అందజేసిన నూతన మొబైల్ టెస్టింగ్ వ్యాన్ ను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ జెడాంగే ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో 60 సం.లు పైబడిన వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి,వారికి ఉచితంగా మందులు అందచేయడం అభినందనీయమని తెలిపారు.జిల్లాలో రెడ్ క్రాస్ కార్యక్రమాలను విస్తృతపరచాలని, అలాగే వీలైనన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించాలని సూచించారు.రెడ్ క్రాస్ చేపట్టబోయే కార్యక్రమాలలో తాను తప్పకుండా పాల్గొనే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ చైర్మన్ జి లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ కమిటీ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, జిల్లా కమిటీ డైరెక్టర్లు శేక్.హామీద్ పాశ, జంపాల అంజయ్య, రెడ్ క్రాస్ సభ్యులు ఎస్పీ యుగంధర్ రావు, స్పందన, రామ్ రెడ్డి,విజయ్ కుమార్, జయలక్ష్మి, మచ్చుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ ఎన్నికలు



**సికే న్యూస్ సత్తుపల్లి మేజార్ మునీర్ .డిసెంబర్ 12.** తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్ సత్తుపల్లి నూతన కమిటీ ఎన్నికలను స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పర్స రమేష్ గౌడ్ హాజరయ్యారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా దూదిపాల ప్రభు కుమార్ చౌదరి, చవల ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి పదిగల రాఘవరావు, సహాయ కార్యదర్శి డి.రామకృష్ణారెడ్డి, కోశాధికారి చవల ప్రభాకర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.అనంత్, గౌరవ సలహాదారు టి.వెంకట్రావు, గౌరవ అధ్యక్షులుగా యస్.వెంకటేశ్వరరావు, యస్.కె.వలి, పి.కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రమేష్ గౌడ్ నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి డివిజన్ అధ్యాపక కమిటీ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫిబ్రవరి నాటికి దేశంలో 29 రాష్ట్రాలలో పూర్తిస్థాయి కమిటీలు వేసి అన్ని ప్రైవేటు అధ్యాపక, ఉపాధ్యాయులకు సంబందించి అన్ని సమస్యలను పరిష్కరించగలమని తెలియజేశారు.

## ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న ముస్లిం మైనార్టీ నాయకులకు తగిన న్యాయం చేయాలి




**ఖమ్మం సి కే న్యూస్ :** స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె అబ్బాస్ బాయ్ మాట్లాడుతూ ఇటీవలే జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న ముస్లిం మైనార్టీ నాయకులకు సీట్లు దక్కలేదని ఇతర పార్టీల నుంచి వచ్చిన వ్యక్తులకు పార్టీ టికెట్లు కేటాయించారని అన్నారు . పార్టీ కోసమే పనిచేసి ఎన్నో ఎదురు దెబ్బలు తట్టుకుని , కేసులు పాలై , అవమానలు భరించి ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ కు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ తరపున ఎంపీ టికెట్ కేటాయించాలని లేదా ఎమ్మెల్సీ అయినా ఇవ్వాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిల గెలుపులో కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు . తెలంగాణలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అధిష్టాన మాటలకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు . రాబోయే పార్లమెంటు (ఎంపీ) ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వాళ్లకు కాకుండా పాత వాళ్లకు అవకాశాలు కల్పించాలని కోరారు . కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటా బాబా లాంటి వ్యక్తులకు కూడ నామినేటెడ్ పదవులు కేటాయించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.డి మొహమ్మద్ , ఎన్.ఎస్.యు.ఐ టౌన్ ప్రెసిడెంట్ పి యశ్వంత్ వర్ధన్ , మైనార్టీ నగర నాయకులు ఎండి మహబూబ్ , రెండోవ డివిజన్ మైనార్టీ ప్రెసిడెంట్ ఎస్ డి ఫరీద్ లు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- బీఎస్పీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్




**సీకే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్ ) డిసెంబర్ 12:**ఆటో కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రవేశపెట్టడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మహిళల పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షించారు. కానీ రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల మంది ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వడంతో పాటు జీవనాధారం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఉద్యమిస్తామన్నారు.

# వడ్డీ వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- పేదల రక్త మాంసాన్ని పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులు
- ఐ ఎన్ టి సి యు చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశం



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్ ) డిసెంబర్ 12:** పేదల అవసరాలను అవకాశంగా తీసుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వడ్డీ వ్యాపారస్తులు పేదలను పీల్చి పిప్పి చేస్తున్నారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐ ఎన్ టి సి యు చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశం అన్నారు. చౌటుప్పల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొంతమంది వడ్డీ వ్యాపారస్తులు చిరు వ్యాపారాలు చేసుకునే సామాన్యుల దగ్గర నుండి అధిక వడ్డీ వసూలు చేస్తూ వారిని పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అవసరాలను అవకాశంగా మలుచుకొని వారి దగ్గర నుండి నగలు,ఇంటి పాత్రలు తనఖా పెట్టుకొని వేలల్లో, లక్షల్లో డబ్బులు ఇస్తూ తర్వాత వారి నుంచి అధిక వడ్డీలను వసూలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు వారిని గురి చేస్తున్నారని అన్నారు. దీనితో సామాన్యులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటువంటి వారిపై చట్టం దృష్టి సారించి కఠిన చర్య తీసుకోవాలని, సామాన్యులకు మేలు చేయాలని అన్నారు. అంతేకాక వడ్డీ వ్యాపారాలు డబ్బు ఇచ్చేటప్పుడు ఒక మాట చెప్పి తీసుకునేటప్పుడు మరో మాట మారుస్తూ నూటికి 10 నుండి 20 రూపాయలు అధిక వడ్డీ వసూలు చేస్తూ ప్రజలను తీవ్రంగా హింసిస్తున్నారని అన్నారు. డబ్బులు కట్టడం ఆలస్యమైతే వారి ఇళ్లకు వ్యక్తిగత సిబ్బందితో వెళ్లి నానా హంగామా సృష్టించి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇలా ప్రజలు మోసం చేస్తున్న వడ్డీ వ్యాపారస్తులపై పోలీసులు ప్రత్యేక నిఘా ద్వారా గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని అన్నారు.

# నష్టపోయిన రైతులపంటలకి పరిశీలిస్తున్న ఏ ఈ ఓ శారద



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ హాతిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామపంచాయతీ పరిధిలో మిచోంగ్ తుఫాను కారణంగా జూలూరుపాడు మండలంలో భారీ ఎత్తున పంట నష్టం జరిగింది పంటల్లో భాగంగా మిర్చి వరి పత్తి అన్ని రకాల పంటలకు రైతు 100% నష్టం వాటిల్లింది దానికి ప్రతిఫలంగా పాపొల్లు జి శారద మేడం పంటలను పరిశీలించి పత్తి మిర్చి వరి పరిశీలించడం జరిగింది తదింత్రం శారదా మాడం మాట్లాడుతూ గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రతిఫలాల్ని రైతులుకి అందిస్తామంటూ అన్నారు

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప మాలదారులకు అన్నదానం



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్ ) డిసెంబర్ 12:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాములకు నిత్య అన్నదానం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నిత్య అన్నదానంలో భాగంగా వీరమళ్ళ రజిని – శ్రీనివాస్ గౌడ్, గంగాపురం మోనిక – కాటంరాజు గౌడ్ దంపతులు అయ్యప్ప మాలదారులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానం స్వీకరించిన అయ్యప్ప భక్తులు దాతల కుటుంబానికి ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని అయ్యప్పస్వామిని మనసారా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చెవగొని మహేష్ గౌడ్ గురుస్వామి, సవ్వోజు మల్లేష్ చారి గురుస్వామి, కళ్లెం నాగరాజు గౌడ్ గురుస్వామి, బత్తుల మల్లేష్ గౌడ్ గురుస్వామి, వంగూరి శ్రీను గురుస్వామి, మారగోని గణేష్ గౌడ్, పొల్ దాస్ రాజు, అన్నదానం నిర్వకులు తొర్పునురి నర్సిహ్మ గౌడ్, సన్నిధానం స్వాములు సుల్తాన్ రాజు, మేకల అనిల్, చెవగోని గణేష్ గౌడ్, మీసాల శ్రీకాంత్, మార్గం శేఖర్, మెలిగె రవి, కట్కూరి కిరణ్ గౌడ్, సాయి కృష్ణ, పల్చం కిరణ్, అందోజు సన్నిధ్ చారి, మంచికంటి శంకర్, బాబ్బురి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పేదే లే



- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.
- గెలిచిన 9 రోజుల్లోనే గ్రామస్తుల సమస్యపై ప్రత్యేక సమావేశం.

**సి కె న్యూస్ సత్తుపల్లి మేజర్ .ప్రతినిధి మునీర్.డిసెంబర్ 12.** మండల పరిధిలోని సత్తెంపేట గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా గెలిచినా 9 రోజుల్లోనే సత్తెంపేట గ్రామానికి వెళ్లి అక్కడ గ్రామ ప్రజలు మరియు ప్రభుత్వ అధికారులు తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సమావేశం నిర్వహించినారు.

ఈ సమావేశం లో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ 15 సంవత్సరాలు గా రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలు ఈనాటికి వెనకపడి ఉండటం దారుణం అని ఈనాటికి సత్తెంపేట గ్రామం రెవిన్యూ పరిధిలో లేకపోవడం గత ప్రభుత్వ వైఫల్యం అని మా ఇంటి తలుపులు 24 గంటలు తెరిచే ఉంటాయి, మాకు ఎప్పుడైనా ఫోన్ చేసి మీ సమస్యలు తెలపవచ్చు వెంటనే మీ సమస్యలు పరిష్కరిస్తాము అని అన్నారు ఎన్నికలు రోజు సత్తెంపేట గ్రామస్తులు ఓట్లు వెయ్యకుండా ప్రభుత్వానికి వ్యతిరేకం గా పోరాటం చేసినప్పుడు మీ ఆవేదన ఆనాడే మాకు అర్థం అయ్యింది అందుకే ఆనాడు మీ సమస్యలు పరిష్కారం కోసం ఇచ్చిన మాట కోసం అధికారులు అందరిని మీ ఊరికి తీసుకువచ్చా అని అన్నారు .

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గ్రామం లో ప్రజల సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సత్తెంపేట గ్రామం లో త్రాగు నీరు, సీసీ రోడ్లు, అంగన్వాడీ బిల్డింగ్, కరెంటు లైన్లు, పెండింగ్ పట్టాలు, బాసరం నుండి సత్తెంపేట గుడి వరకు రోడ్డు నిర్మాణం,సింగరేణి వల్ల బ్లాస్టింగ్ సమస్యలు, రేషన్ కార్డు, బాత్ రూమ్ లు, రేషన్ సమస్య ఇలా పలు సమస్యలు పై చర్చించి అతి త్వరగా సమస్యలు పరిష్కరించాలి అని అధికారులను ఆదేశించారు.

. సత్తెంపేట గ్రామ ప్రజలు అందరు కలిసి ఆనందం తో మట్టా దంపతులకు సన్మానం చేశారు.సత్తెంపేట గ్రామస్తులు ఆనందానికి అవధులు లేవు. సంవత్సరాలు గడిచిన మా గ్రామం వెనకబడి వుంది . మా గోడు పట్టించుకున్న నాధుడు లేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగనే సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి వచ్చి ఇన్ని సమస్యలు ఒక్కసారే ప్రజా దర్బార్ లో పరిష్కరించటం మా అదృష్టం అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు తెలిపారు

ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, సిపిఐ, తెలుగుదేశం నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో ప్రజల విజయోత్సవ సభలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





- గుండాల మండలాన్ని గుండెల్లో పెట్టి చూసుకుంటా....బీర్ల ఐలయ్య

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం గుండాలం మండలంలో బీర్ల ఐలయ్య భారీ మెజార్టీ తో ఎమ్మెల్యే గా గెలిసిన సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించారు..అనంతారం గ్రామం నుండి భారీ బైక్ ర్యాలి నిర్వహించి,గుండాల కు చేరుకున్నారు.ఆ తర్వాత హైమవతి ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలు,అభిమాననూలు పెద్దఎతున్న హాజరైయ్యారు.అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..ఈ విజయం ప్రజలవిజేయమన్నారు.గుండాల మండలన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు.మండల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా నాగా సీతారాములు ఎన్నిక.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 12,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కు గౌరవ అధ్యక్షులుగా మాజీ క్రీడాకారుడు నాగా సీతారాములు ఎన్నికయ్యారు. కొత్తగూడెంలో నీ స్థానిక క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పి .కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కమిటీ సమావేశంలో సభ్యులంతా మాజీ క్రీడాకారుడైన నాగా సీతారాములు ను గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాగా సీతారాములు ఈ పదవిలో రెండు సంవత్సరాలు కొనసాగుతారు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కు గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన నాగా సీతారాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రెజ్లింగ్ క్రీడ అభివృద్ధి కొరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిభావంతులైన క్రీడా కారులుగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారాలు అందిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నాగా సీతారాములు గౌరవ అధ్యక్షులు ఎంపికైన సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .కాశీ హుస్సేన్, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ కె. కృష్ణారావు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ. మొగిలి. జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధి సదానందం, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# భువనగిరి ఎంపీ స్థానంపై ఫోకస్

**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 12:** భువనగిరి పార్లమెంట్ స్థానం పైన యువనేతల ఫోకస్ పెట్టినట్టు తెలుస్తుంది. టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాలిగౌరారం మండలానికి చెందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ దఫా బీసీ కోటాలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఎంపీ రేస్ లో ఉన్నారు. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడైన ఆయన పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది.





# ఎమ్మెల్యే డా"తెల్లం వెంకటరావును సన్మనించిన విశ్రాంత ఉద్యోగులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 12,** నూతనంగా ఎన్నుకోబడిన భద్రాచలం స్థానిక శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట రావు ను రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సంద్భంగా డాక్టర్ వెంకట్ రావు మాట్లడుతూ మీ అందరి సహకారం తో నేను ఎమ్మెల్యే గా ఎన్నికైనాని , నేనే మీ కార్యాలయనికి ఈ నెల 31 వ తారీఖున వస్తానని మీ అందరితో కొంత సమయం గడుపుతాను అని తెలియచేశారు. ఈ స%శీ%దర్భంగా అద్యక్షులు మాట్లాడుతూ వారి అభిమానానికి కృజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్ర్యమానికి గౌరవ అధ్యక్షులు డాక్టర్ గోళ్ల భూపతి రావు, కార్యదర్శి వెంకన్న, ఖాదర్, రామచందర్ రావు, శేఖర్, మాణిక్య కుమారి, కన్నయ లాలు, కృష్ణ ,వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సేవదళం లియూత్ అధ్యక్షులు గా సట్టా బాను నియామకం పత్రం అందచేసిన అమీర్ భాయ్



**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి..శ్రీనివాస్. డిసెంబర్.12 :** దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండల్ కెసిఆర్ సేవాదళ్ అధ్యక్షుడిగా గొడుగుపల్లి గ్రామనికి చేందిన సట్ట బానుకు. నియామక పత్రం అందజేసిన అమీర్ భాయ్ , భాను మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యత ను సక్రమంగా అమలు చేస్తానని, మండల ప్రజలకు కెసిఆర్ అభిమానులకు. సేవా కార్యక్రమం నిర్వహిస్తానని, చెప్పడం జరిగింది మరియు నాకు ఈ బాధ్యత అప్పజెప్పినందుకు అమీర్ భాయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు

# కొమ్మినేని రాంబాబుని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**సికె న్యూస్ ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని రాంబాబు థైరాయిడ్ సర్జరీ చేపించుకున్న విషయం తెలుసుకొని ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకున్న జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ మరియు టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ , కాంగ్రెస్ నాయకులు ధర్మరాజుల వెంకటనారాయణ, అరిగేల నరసింహారావు , బాలాజీ నాయక్ ,బానోత్ మంగ్యా నాయక్ మరియు తదితరులు.

# నిజాయితీపరమైన పరిపాలన అందించాలి

- డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరులో అవకతవకలపై సుదీర్ఘ చర్చ
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హొలీకేరిని కలిసి పలు విషయాలను చర్చించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 12:( సీకే న్యూస్ )కాంగ్రెస్ పార్టీది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు పారదర్శకమైన ప్రభుత్వ సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హొలీకేరిని ఎమ్మెల్యే శంకర్ మర్యాదపూర్వకంగా జిల్లా కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు ముఖ్యమైన విషయాలను ఎమ్మెల్యే శంకర్ కలెక్టర్ తో చర్చించారు. గత ప్రభుత్వాల మాదిరిగా పాలన వద్దని నిష్పక్షపాతంగా పాలన జరగాలని కలెక్టర్ కు సూచించినట్లు చెప్పారు. గతంలో పరిపాలన సాలభ్యాల విషయంలో ప్రజలు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. షాద్ నగర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో అనేక తప్పులు దొరినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. లబ్ధిదారుల ఇళ్ల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు గతంలోనే తమ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఈ అంశాన్ని పలు సందర్భాల్లో స్థానిక అధికారులకు ఉన్నతాధికారులకు వివరించినట్లు పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు నిరుపేదలకు కాకుండా కొంతమందికి అధికార పార్టీ నాయకులు, దళారీలు అగ్రతాంబూలం ఇచ్చిందన్న విషయాలను జిల్లా కలెక్టర్ భారతి హొలికేరితో సుస్పష్టంగా చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక విషయంలో నిజమైన నిరుపేదలకు నిలువు నీడలేని బడుగు జీవులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తెచ్చినట్టు చెప్పారు.



గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు కొందరు ఏకపక్షంగా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా ఇతరులకు ఇండ్లను కేటాయించిన అంశాలపై సుదీర్ఘ ప్రస్తావన జరిగింది. ఏది ఏమైనప్పటికీ ప్రజలకు అనువైన పరిపాలన ఉండాలని అధికారులు ప్రభుత్వానికి పూర్తిగా సహకరించి అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొలికేరికి సూచించినట్టు తెలిపారు..

# అంతర్ జిల్లా దొంగ అరెస్టు.

15 తులాలు బంగారం ఒక ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ స్వాధీనం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 12,నెలరోజుల క్రితం భూపాలపల్లికి చెందిన దురిశెట్టి స్వామి నిరంజన్ అనే దొంగ మరి కొంత మంది భద్రాచలం లోని గోల్డుస్మిత్ కాలనీ కి చెందిన ఉండు మాధవ రావు అనే వ్యక్తి యొక్క ఇంట్లోకి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువా పగులగొట్టి దానిలో ఏమి దొరక్కపోతే ఇంటి ముందు నిలిపి ఉంచిన హొండా షైన్ బండిని దొంగిలించాడు. ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా, 20.11.2023 ఈ దొంగతనము కి పాల్పడిన ముగ్గురు వ్యక్తులు మైపా నవీన్, పూజారి సూర్య ప్రకాష్ మరియు సాయి తేజను వారి దగ్గర నుండి హొండా షైన్ మోటార్ సైకిల్ని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు . తిరిగి ఇట్టి కేసులో మెదటి ముద్దాయి అయిన దురిశెట్టి స్వామి నిరంజన్ మంగళవారం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వాహన తనిఖీ చేస్తుండగా సారపాక వైపు నుండి భద్రాచలం నకు దొంగ మోటార్ సైకిల్ పై వస్తుండగా పట్టుకుని విచారించగా, ఇట్టి వ్యక్తి ఇంతకు ముందు పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చా తరువాత కూడా దొంగతనాలు చేశాడు. ఈ కేసుతో పాటు మణుగూరు, గోదావరిఖని లో కూడా దొంగతనాలు చేసి ఆ దొంగతనం చేసిన బంగారాన్ని అతని స్నేహితుడు అయినా సాయి తేజకి ఇచ్చి గుర్తుతెలియని వ్యక్తులు అమ్ముకొని రమ్మని చెబుదామని వెళ్తుండగా పట్టుకునారు. అతని నుండి రెండు ప్రాంతాలలో దొంగిలించిన 15 తులాలు బంగారు వస్తువులు మరియు ఒక ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ ను స్వాదినాపర్చుకొని భద్రాచలం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# కోమటిరెడ్డి యవసేన ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ఘనంగా సన్మానం....

- శాలువాతో సత్కరించిన కోమటిరెడ్డి యువసేన జిల్లా అధ్యక్షుడు చొప్పదండి పూర్ణచందర్





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12 :కోమటిరెడ్డి యవసేన ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కోమటిరెడ్డి యువసేన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చొప్పదండి పూర్ణచందర్ (చిట్టి) పూల బొకే అందించి, శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కోమటిరెడ్డి యువసేన నాయకత్వం కృషి చేస్తుందని,ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్,పోరల్ల సతీష్ కుమార్, ఓబిసి టౌన్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు మన్నెసంతోష్,మైల వెంకటేష్ జూకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# గుండాల మండలంలో ప్రజల విజయోత్సవ సభలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

- గుండాల మండలన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా...బీర్ల ఐలయ్య

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం గుండాలం మండలంలో బీర్ల ఐలయ్య భారీ మెజార్టీ తో ఎమ్మెల్యే గా గెలిసిన సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఈ విజయం ప్రజలవిజేయమన్నారు. గుండాల మండలన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. మండల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# భువనగిరి లో పెరుగుతున్న రోగుల సంఖ్య

సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 12:వాతావరణం మార్పులతో యాదాద్రి జిల్లాలో జ్వరం, జలుబు, దగ్గు,బాధితుల సంఖ్య పెరుగుతుంది. వారం నుంచి ఇన్ పేషెంట్స్ ఎక్కువగా వస్తున్నారు. చలి గాలులతో శ్వాస సంబంధిత సమస్యలు, వైరల్ జ్వరాలు, ఫ్లూ కేసులు పెరిగాయి. ఓపిలో ప్రతిరోజు 300 నుండి 350 వస్తుండగా పది రోజుల నుంచి ఆ సంఖ్య 400 పైనే ఉంది.

# భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ టికెట్ పై ఫోకస్



సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 12:భువనగిరి పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కీలక నేతలు దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. భువనగిరి మాజీ ఎమ్మెల్యే భువనగిరికి ఎమ్మెల్యేగా వ్యవహరించి ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ఓడారు. ఆయన ఎంపీగా పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తుంది. మాజీమంత్రి ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య ఇద్దరూ పోటీ చేసే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెప్పుకుంటునాయి.

# యాదాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం.....



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 12 :యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మల్లపురం లోని దేవస్థానం తోటలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించి, కార్తీక వనభోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గీతారెడ్డి,చైర్మన్ నరసింహమూర్తి,ఆలయ సిబ్బంది, అర్చకులు, మీడియా ప్రముఖులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ అజీజ్ :గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం రోజున సమ్మెకు దిగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని మరియు పెన్షన్తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలి. సీనియర్ జిడిఎస్ ఉద్యోగులను 12 ,24,36 సంవత్సరాల సర్వీస్కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలి, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలి. ఇన్సెంటివ్ కమిషన్ పద్ధతి రద్దు చేసి జిడిఎస్ చేసే ప్రతి పనిని వర్క్ లోడ్ లోనికి తీసుకోవాలి. మరియు అన్ని రకాల సేవింగ్స్ పనులను వర్కు లోడు లోనికి తీసుకోవాలి, సమాన పనికి సమాన వేతనం అనే సూత్రం ప్రకారం కొత్తగా నియమించబడిన జిడిఎస్ లకు 5 గంటల పనికి సెకండ్ టిఆర్ఏ ఇవ్వాలి వార్షిక అగ్రిమెంట్లు మంజూరు చేసే విషయంలో వివక్షకు ముగింపు పలకాలి రెగ్యులర్ స్టాఫ్ కి జిడిఎస్ లకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయు లో వాడే విధానం పాటించాలి, బిజినెస్ టార్గెట్ల పేరుతో జిడిఎస్ లను వేధించే అన్ని పద్ధతులను ఆపివేయాలి. జిడిఎస్ ఇష్టానికి వ్యతిరేకంగా సొంత మొబైల్ ఫోన్లో ఉపయోగించాలని ఒత్తిడి చేయడం ఆపివేయాలి. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్. అలాంటి సోషల్ మీడియా స్లాట్ పాములను అనుసరించాలని బలవంతం పెట్టకూడదు ఇట్టి డిమాండ్లను నెరవేర్చాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు కోరారు

# ఐఎన్టియుసి యూనియన్ లో పలువురి చేరిక

సీ కే న్యూస్ :కార్పొరేట్ ఐ ఎన్ టి యు సి ఆఫీస్ నందు కార్పొరేట్ వైస్ ప్రసిడెంట్ అభిషేక్ ఆధ్వర్యంలో కే .సింధూజ (సెంట్రల్ స్టోర్ ),ఊర్మిళ రాజ్య లక్ష్మి (ఫారెస్ట్ )నుండి ఐ ఎన్ టి యు సి యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రసిడెంట్ ఆల్బర్ట్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ పీతంబార్ రావు, మహేష్ కుమార్ , విలియమ్స్ , తదిరులు పాల్గొన్నారు.




# నూతన ప్రభుత్వం లో ఉస్మాన్ బిన్ మొహమ్మద్

- అల్ హాజ్రి కి వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి కేటాయించాలిలి
- సీఎం రేవంత్ రెడ్డి కి ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ నాయకుల విజ్ఞప్తి



సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 12:తెలంగాణ రాష్ట్రం వక్ఫ్ బోర్డు చైర్మన్ ఉస్మాన్ అల్ హాజీరీ కి కేటాయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లోని గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది తెలంగాణ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ జమాల్ షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ముస్లిం మైనారిటీ లు ఏకమై కాంగ్రెస్ పార్టీ ని అధికారం లో తేవడానికి ఎంతో కృషి చేసారని అన్నారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల లో మైనారిటీ లకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. మరియు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి కార్వన్ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ అల్ హాజీరీ కి ఇవ్వాలని సీఎం ను కోరారు.

అలాగే భువనగిరి ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ నాయకులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా

వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారం లో వచ్చిందని గత రెండు పర్యాయాలు హైదరాబాద్ కార్వన్ నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఉస్మాన్ బిన్ మొహమ్మద్ అల్ హాజ్రి కి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి ఇవ్వాలని

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కో అప్షన్ సభ్యులు ఎండీ ఆబేద్ అలీ మాట్లాడుతూ అలాగే గతః కొన్ని సంవత్సరాల నుండి వక్ఫ్ బోర్డు భూములు అన్యాక్రాంతం కాకుండ కాపాడే వ్యక్తి ఉస్మాన్ అల్ హాజ్రి అని అన్నారు.

వేల ఎకరాలు వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండ రియల్ స్టేట్ కబ్జా దారుల నుండి కాపాడి వక్ఫ్ బోర్డు కి అప్పగించారని ఎక్కడ కూడ టి ఆర్ ఎస్ ప్రభుత్వానికి భయపడకుండ వక్ఫ్ భూములు స్వాధీన పరచడం లో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. అలాగే అతడిపై గతః ప్రభుత్వం మరియు రియల్ స్టేట్ మాఫియా అక్రమ కేసులు పెట్టి జైల్లో వేశారని అయినా భయపడకుండా వక్ఫ్ భూములను కాజేసే వాళ్ళ గుండెల్లో నిద్రపోయి వాళ్లకు వణుకు పుట్టించాడని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు రికార్డ్ రూం కు తాళం పెట్టి వేల ఎకరాల భూముల రికార్డ్ లేకుండా చేసిందని అన్నారు. వక్ఫ్ భూముల పరిరక్షణ కు ఉద్యమాలు చేసిన నీతి నిజాయితీ నిబద్ధత గల వ్యక్తి ఉస్మాన్ అల్ హాజ్రి కి వక్ఫ్ బోర్డు చైర్మన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ని కోరారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండీ ఆబేద్ అలీ,ఎండీ సిరాజ్,ఎండీ ఫయాజ్ ఎండీ ఖలీల్ ఎండీ ఫరూక్,ఈద్గా ఖతీఫ్,ఎండీ సలీం, ఎండీ సుజాఒద్దీన్,ఎండీ ఇస్తియాక్ ఎండీ మతిన్ షరీఫ్ ఎండీ ఉస్మాన్,ఎండీ ఖాజా తదితర ముస్లిం జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 12:నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు శాసనసభ సభ్యులకు ప్రభుత్వం 2018లో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భవనాలు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు అప్పగించేందుకు ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం భువనగిరి కార్యాలయాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈనెల 15న నూతన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజలకు ఈ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండనున్నారు.

## దారావత్ తండా సర్పంచ్ గేమా నాయక్ పైన చర్యలు తీసుకోవాలి

దారావత్ తండా సర్పంచ్ గేమా నాయక్ పైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు..



సీ కే న్యూస్ :జనగామ జిల్లా ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకుడు ఇప్ప పృథ్వి రెడ్డిపై వ్యక్తిగత దూషణ,బెదిరింపులకు పాల్పడ్డందుకు దారావత్ తండా సర్పంచ్, బీఆర్ఎస్ వ్యక్తి గేమా నాయక్ పైన చర్యలు తీసుకోవాలని దేవరుప్పుల ఎస్ఐ శ్రవణ్ కుమార్ కు ఫిర్యాదు అందింది. వాట్సాప్ సామజిక మాధ్యమంలో తన పరువుకు నష్టం కలిగేలా అనుచిత వ్యాఖ్యలు చేసాడని,బహిరంగ ప్రదేశాల్లో తన పైన బెదిరింపులకు పాల్పడ్డాడని వెంటనే గేమా నాయక్ పైన కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను కోరినట్టు పృథ్వి రెడ్డి ఈ సందర్భంగా తెలియజేసారు. ఇందుకు సంబందించిన రుజువులు, ఇతర వివరాలను ఈ సందర్భంగా అధికారులకు అందజేసినట్టు తెలియజేసారు. ఎన్నికల సందర్భంలో బానోత్ దేవి అనే మహిళను బెదిరించి తన పైన అక్రమ కేసును నమోదు చేయించినట్టు వారు తెలియజేసారు. తనతో పాటు కొత్త తండా వాసి అంగోత్ వంశీ పైన కూడా గేమా నాయక్ అక్రమ కేసు నమోదు చేయించి బెదిరించి పార్టీ ఫిరాయింపుకు పాల్పడ్డాడని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తల పైన అక్రమ కేసులను నమోదు చేయించారని, వారందరి పైన చట్టపరంగా చర్యలుంటాయని పృథ్వి రెడ్డి తెలియజేసారు.దారావత్ తండా సర్పంచ్ గత 5 సంవత్సరాలుగా గ్రామ పంచాయితీ నిధుల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు, అవినీతికి పాల్పడ్డాడని గ్రామస్తులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో గత 5 సంవత్సరాలుగా గ్రామానికి కేటాయించిన నిధులు, చేసిన ఖర్చులు, వాటికి సంబందించిన బిల్లుల వివరాలను అందజేయాలని పంచాయితీ కార్యదర్శికి గ్రామ అధ్యక్షుడు దారావత్ రవీందర్ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు అందజేశారు. వారం రోజుల్లోగా కోరిన వివరాలు అందజేస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారని రవీందర్ తెలియజేసాడు.

ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు ఇప్ప పృథ్వి రెడ్డి, తండా సీనియర్ నాయకులు దేవా నాయక్, కిషన్, లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు సావిత్రి, ఉపాధ్యక్షుడు నరేష్, యూత్ అధ్యక్షుడు కిరణ్, యువజన నాయకులు రాము, బాలాజీ, నర్సింహా, సోషల్ మీడియా ఇంచార్జి బిక్కు, బానోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## తాంత్రిక పూజల పేరిట హత్యలు

- తాంత్రిక పూజల పేరిట 10 మందిని హత్య చేసిన నాగర్‌కర్నూల్ వ్యక్తి
- గుప్తనిధుల వెలికితీతకు తాంత్రిక పూజలు చేస్తానంటూ నిందితుడు నమ్మబలికినట్టు సమాచారం
- అమాయకుల నుంచి భారీగా డబ్బు వసూలు, డబ్బు లేనివారి వద్ద భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వైనం
- నిధి దొరక్క భూమి తిరిగి ఇచ్చేయాలంటూ ఒత్తిడి చేసిన వారిని హత్య చేశాడని ప్రచారం



సీ కే న్యూస్ : నాగర్ కర్నూల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి తాంత్రిక పూజల పేరిట ఏకంగా 10కి పైగా హత్యలకు పాల్పడ్డాడనే వార్త కలకలం రేపుతుంది. గుప్తనిధుల ఆశచూపి, క్షుద్రపూజలు చేస్తానంటూ దూరప్రాంతాలకు తీసుకెళ్లి హత్యలకు పాల్పడినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇళ్లలో, పొలాల్లో గుప్తనిధుల వెలికితీతకు తాంత్రిక పూజలు చేస్తానంటూ అమాయక ప్రజలను సదరు నిందితుడు నమ్మించేవాడని పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. భారీ మొత్తంలో డబ్బు వసూలు, డబ్బు లేని వారి స్థిరాస్తులను తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకునేవాడు.

నిధి దొరికిన తర్వాత డబ్బులు చెల్లిస్తే తిరిగి భూమిని వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తానని నమ్మబలికేవాడని తెలుస్తోంది. ఎంతకీ నిధి దొరక్క తమ భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేసిన వారిని హత్య చేశాడని తెలుస్తోంది. ఈ విధంగా వేర్వేరు ప్రాంతాల్లో 10కిపైగా హత్యలు చేసినట్లు తెలుస్తోంది. ఇవన్నీ అనుమానాస్పద మృతి కేసులుగా ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయని సమాచారం. ఈ హత్యలకు సంబంధించి పోలీసులు మంగళవారం ప్రకటన చేసే అవకాశం ఉంది.

నవంబర్‌లో వనపర్తి జిల్లాలోని వీపనగండ్ల మండలానికి చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి వెంకటేశ్ హత్యతో ఈ నిందితుడి హత్యలు బయటకొచ్చాయని తెలుస్తోంది. హత్యకు గురైన వెంకటేష్ వద్ద నిందితుడు డబ్బులు తీసుకొని క్షుద్రపూజల పేరిట దూరంగా తీసుకెళ్లి హత్య చేసినట్టు గుర్తించారని తెలుస్తోంది. వెంకటేష్ కుటుంబ సభ్యులతో నిందితుడికి పరిచయం ఉండడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి.

నవంబర్ 26న నాగర్‌కర్నూల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం బయటపడింది. దర్యాప్తు చేస్తుండగా ఈ హత్యలు వెలుగుచూసినట్టు తెలుస్తోంది. కాగా నిందిత వ్యక్తి నాగర్‌కర్నూల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి అని సమాచారం. నిందిత వ్యక్తి గతంలో జిల్లాకేంద్రంలో కుటుంబంతో కలిసి నివసించేవాడని, రియల్‌ఎస్టేట్ వ్యాపారం నిర్వహించేవాడని తెలుస్తోంది. 2018లో వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయాక తాంత్రిక పూజల పేరిట జనాలను నమ్మించడం మొదలుపెట్టాడని సమాచారం.

## కెసిఆర్ ను పరామర్శించిన గాదరి కిశోర్



సీ కే న్యూస్ : హైదరాబాద్ పట్టణంలోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్.బీఆర్ఎస్ అధినేత కేసీఅర్ త్వరగా కోలుకోవాలని, భగవంతుడి ఆశీస్సులు కెసిఆర్ పై ఉంటాయని ఆయన కాంక్షించారు.

# ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు.జిల్లా కలెక్టర్ ప్రియాంక అల.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 12,

ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సెక్టార్లకు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం భద్రాచలం ఆర్డీఓ కార్యాలయం లో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాల పై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22వ తేదీ సాయంత్రం తెప్పోత్సవం, 23వ తేదీ ఉదయం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. ఆయా శాఖల అధికారుల కు కేటాయించిన విధులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. గోదావరి లోతును తెలియజేయు విధంగా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. 22వ తేదీన బాణాసంచాలు కాల్చటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. దేవస్థానం, స్నానాల ఘాట్ వంతెన, కరకట్టలను విద్యుద్ధీకరణ చేయాలని చెప్పారు. మొత్తం మండపాన్ని 7 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్ కు బారి కేడింగ్ చేయాలని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 22, 23 రెండు రోజులు అత్యంత ముఖ్యమైన రోజులని అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సురక్షిత మంచినీరు, ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని మిషన్ భగీరథ, పౌరసరఫరాలు, ఆరహార తనిఖీ అధికారులను ఆదేశించారు. తెప్పలోనికి. అనుమతించే వ్యక్తులకు పాసులు జారీ చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని డిపివోకు సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల లో భక్తులకు సురక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మంచినీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు.లాంచ్ యొక్క పటిష్టతను తనిఖీ చేసి ఇరిగేషన్ అధికారులు ధ్రువీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పర్ణశాలకు కూడా అదుపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రాచలం బస్టాండ్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉంచాలని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు చేపెట్టాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. దేవాలయ పరిసరాల్లో ఆరు అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు 25 మంది డాక్టర్లు, 85 మంది పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర సేవలకు బెడ్లు అందుబాటు లో ఉంచాలని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. సమీప రాష్ట్రంలో జిల్లాకు సరిహద్దునున్న ప్రాంతంలో. మద్యం అమ్మకాలు నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే 22, 23 తేదీల్లో మాంసపు విక్రయాలు నిలుపుదల చేయాలని చెప్పారు. పార్కింగ్, ట్రాఫిక్ ఆంక్షలు ఆర్టీవో, పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సమస్య వస్తే తక్షణమే సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. హొటల్స్ లో తిను బండారాలను తనకి చేయాలని, అధిక ధరలకు విక్రయించకుండా ధరలు నిర్ణయించాలని చెప్పారు.

ఈ సమావేశంలో ఐటిడిఎ పి ఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం, దేవస్థానం, తెప్పోత్సవం జరుగు ప్రాంతాలను పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండపంలో భక్తులు తిలకించేందుకు ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

## గ్రేటర్ హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెర్వులను పరిరక్షిస్తాం: మధుయాష్కీ గౌడ్..



ఎల్బీనగర్, డిసెంబర్ 12 (న్యూస్ ఇండియా తెలుగు): ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెర్వులన్ని ఖబ్జాలకు గురయ్యాయని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. హయత్ నగర్ లోని సర్వే నెం 98, 99 లోగల హత్తిగూడా చెర్వును మంగళవారం సీపీఐ నాయకులతో కలిసి మధుయాష్కీ గౌడ్ సందర్శించారు. హత్తిగూడా చెర్వుకు పుల్లారెడ్డి స్వీట్ హౌస్ నుండి సుమారు ఆరు కాలనిలతో పాటు వ్యవసాయ క్రీడా నుండి కూడా వర్షాకాలంలో బారి వరధి నిరు ఈ హత్తిగూడా చెరువులోకి వచ్చేది ఈ చేరువు నుండి కుట్లూరు చెరువుకు వరద నీరు పోయేది. అలాంటిదిచుట్టూ కబ్జా కావడంవల్ల లక్ష్మి భవాని కాలని మొత్తం జలమయంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. హత్తిగూడా చేరువు ప్రాంతం నుండి ఆర్డీవోతో ఫోన్ లో మాట్లాడారు. కబ్జాకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని చెర్వుని పరిరక్షించాలని చుట్టూ ఫినిషింగ్ వేయాలని అధికారులను కోరారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే, రెవిన్యూ అధికారులు, పోలీసులు కుమ్మక్కై కబ్జాదారులకు సహకరించారని మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గ్రేటర్ పరిధిలోని చెర్వులన్ని కాపాడుతామన్నారు. ఈ విషయంపై ఆర్డీవో స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మధుయాష్కీ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రా చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గజ్జి శ్రీనివాస్ యాదవ్ సీపీఐ హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి రమావత్ సక్రు, దిండు ప్రవీణ్ గౌడ్, రఘు గౌడ్, సునీల్ గౌడ్, కృష్ణ, బాబా యాదవ్, శ్రీధర్, పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం



సీ కే న్యూస్ :మేడ్చల్‌మేడ్చల్ పట్టణంలో నీ ఏడుగుల్లు ప్రాంగణంలో అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం శ్రీ పాద వల్లభ ట్రస్టు వారి ఆధ్వర్యంలో జరిగింది. ప్రతి నెల అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

ఇట్టి కార్యక్రమం లో శ్రీ పాద వల్లభ ట్రస్టు సభ్యులు రమేష్ గుప్తా తాళ్ళపల్లి, నరేంద్ర చారి,దశరథ్ ముదిరాజ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నేత.... హ్యాట్రిక్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ...



సీ కే న్యూస్ :ఎమ్మెల్యే గాంధీ కి అభినందనల వెల్లువ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కి శుభాకాంక్షలు తెలిపిన హఫీజ్పెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాలనీల అసోసియేషన్ సభ్యులు

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన శుభసందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ,శాలవతో సత్కరిస్తూ అభినందనలు తెలియచేసిన హఫీజ్పెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని , నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ కి , కేటీఆర్ కి, మన %దీ=హా% పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు,ఉద్యమకారులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు,కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ నా పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను గాంధీ తెలియచేసారు.మరింత భాద్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## మెరుగైన వైద్యం అందుబాటులో బ్రింద హాస్పిటల్

- జిపిఆర్ ట్రస్ట్ ద్వారా పేదలకు సహాయం చేస్తాం-గుర్రం సత్యనారాయణ

ఖమ్మం సీ కే న్యూస్ :ఖమ్మం నగరం నందు అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక మెరుగైన వైద్యం కల్పిస్తామని జిపిఆర్ ట్రస్ట్ చైర్మన్ (బ్రిందా హాస్పిటల్ మేనేజ్‌మెంట్) గుర్రం సత్యనారాయణ పేర్కొన్నారు.పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని, జిపిఆర్ ట్రస్ట్ ద్వారా అనేకమందికి సాయం అందిస్తూ ప్రతీ క్షణం పెద ప్రజల కోసం...ప్రతీ శ్వాస ప్రజల ధ్యాస అంటున్నారు గుర్రం సత్యనారాయణ.బ్రిందా మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఖమ్మంలో కలదు.హాస్పిటల్ కి వచ్చినటు వంటి పేషెంట్ కు 50 శాతం తక్కువ ధరతో హాస్పిటల్లో చికిత్స నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అలాగే ఏమైనా సమస్యలు ఉన్న నిరుపేదలు ఎటువంటి ఇబ్బందులు ఉన్న ట్రస్టు ద్వారా సహాయం చేస్తామని అన్నారు.

# సలార్.. ఇది న్యాయమేనా?



షానాయ కపూర్ అద్భుతమైన లుక్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి రాబోతున్న సినిమా సలార్. ఈ మూవీ డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. మూవీపై భారీ ఎక్స్ పెక్టేషన్స్ నెలకొని ఉన్నాయి. బాహుబలి 2 తర్వాత ప్రభాస్ చేసిన మూడు సినిమాలు ఫ్యాన్స్ ని మెప్పించలేదు. దీంతో సలార్ కచ్చితంగా అభిమానుల ఆకలి తీరుస్తుందని అంచనా వేస్తున్నారు.తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. మూవీలో దేవా పాత్రలో ప్రభాస్ పవర్ ఫుల్ గా కనిపించబోతున్నాడని ట్రైలర్ తోనే స్పష్టం అయ్యింది. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న ఈ సినిమా మొదటి పార్ట్ సీజ్ ఫైర్ తో ప్రభాస్ థియేటర్స్ లో విధ్వంసం సృష్టించడానికి రెడీ అవుతున్నాడు. అయితే మూవీ రిలీజ్ కి ఇంకో పదిరోజుల సమయం మాత్రమే ఉంది.

ఒక్క ట్రైలర్ తప్ప సినిమా నుంచి ఎలాంటి ప్రమోషన్ యాక్టివిటీస్ లేవు. సాంగ్స్ కూడా రిలీజ్ చేయలేదు. తాజాగా వినిపిస్తోన్న టాక్ బట్టి మూవీ ప్రమోషన్స్ లేకుండానే డైరెక్ట్ గా థియేటర్స్ లో రిలీజ్ చేయబోతున్నారంట. ఈ మధ్యకాలంలో పెద్ద సినిమాలకి సైతం ప్రీరిలీజ్ ఈవెంట్స్ పెట్టడంతో పాటు రెండు వారాల ముందుగానే మీడియాతో మాట్లాడటం, ఇంటర్వ్యూలు ఇవ్వడం వంటివి చేస్తున్నారు.ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమే ఇప్పటి వరకు ప్రమోషన్స్ కి దూరంగా ఉంటూ వస్తున్నాడు. తాను కూడా ప్రీరిలీజ్ ఈవెంట్ లో కచ్చితంగా పాల్గొంటున్నారు. అయితే మొదటి సారి ఎలాంటి ప్రమోషన్ యాక్టివిటీస్ లేకుండా సలార్ మూవీని రిలీజ్ చేయబోతు న్నారంట. ఆదిపురుష్ సినిమాకి ప్రభాస్ ఎలాంటి ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. అయితే ప్రీరిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా చేశారు. కానీ సలార్ కి అది కూడా పెట్టడం లేదు. వెయ్యి కోట్ల దర్శకుడు, రెండు వేల కోట్ల కలెక్షన్స్ అందుకున్న హీరో కాంబోలో వస్తోన్న సినిమా అనే ఒక్క బ్రాండ్ తోనే సలార్ ని థియేటర్స్ లో వదులుతున్నా రు. అస్సలు ప్రమోషన్స్ నిర్వహించకపోవడానికి కారణం ఏంటి, కనీసం సాంగ్స్ కూడా రిలీజ్ చేసుకోకపోవడానికి రీజ న్ ఏమి ఉండొచ్చు అనేది అభిమానులకి అర్ధం కావడం లేదు. అయితే ప్రభాస్, ప్రశాంత్ నీల్ ఇమేజ్ సినిమాకి ఓపెనింగ్స్ తీసుకొస్తుందని చిత్ర యూనిట్ బలంగా నమ్ముతుంది.



సాక్షి మాలిక్ మంత్రముగ్ధుల ను చేసే అలంకారమైన వస్త్రధారణ

# అమ్మడు అక్కడా? ఇక్కడా? అన్నింటానా!



సమంత నిర్మాతగా కొత్త ప్రయాణం మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. అమెరికాలో ఉన్న సమంత ఒక్క సారిగా ఎవ్వరూ ఊహించని విధంగా సర్ ప్రైజ్ ఇచ్చింది. ట్రలాల మూవింగ్ పిక్చర్స్ పేరుతో నిర్మాణ సంస్థని స్థాపించింది. మండోవా మీడియా వర్క్స్ తో కలిసి ఈ సంస్థని ఏర్పాటు చేసినట్లు తెలిపింది. న్యూ జెనరేషన్ కంటెంట్ ని ఎంకరేజ్ చేసే ఉద్దేశ్యంతో ఈ ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసినట్లు ప్రకటించింది. లో బడ్జెట్ సినిమాలు.. వెబ్ సిరీస్ లు తన నిర్మాణ సంస్థ టార్గెట్ గా పనిచేయనుంది. ఇంత వరకూ బాగానే ఉంది. కానీ ఈ నిర్మాణ సంస్థని ఏ భాషలో యాక్టివ్ గా ముందుకు తీసుకెళ్తాది? అన్నది ఆసక్తికరం. ఈ విషయాన్ని మాత్రం అమ్మడు రివీల్ చేయలేదు. సమంత టాలీవుడ్ సహా కోలీవుడ్ లో అగ్ర హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. ఈ రెండు పరిశ్రమల నుంచి సమంతకు భారీ ఫాలోయింగ్ ఉంది. పరిచయాలు పెద్ద ఎత్తున ఉన్నాయి. సమంతనే ఓ బ్రాండ్ గా ఈ రెండు పరిశ్రమలు భావిస్తున్నాయి. ఇక బాలీవుడ్ లో ఇంకా సినిమాలైతే ఇంకా చేయలేదు గానీ..ప్లానింగ్స్ అయితే భారీగానే కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ తో నార్త్ రీజియన్ లోనూ మంచి పేరు సంపాదించింది. ప్రస్తుతం 'సీటాడెల్' ఇండియన్ వెర్షన్ లో నటిస్తోంది. ఈసిరీస్ తో అమ్మడి పేరు మరింత ఫేమస్ అవుతుందని ధీమాగా ఉంది. ఈ నేపథ్యంలో సమంత కొత్త నిర్మాణ సంస్థ ఏ భాష టార్గెట్ గా సినిమాలు నిర్మిస్తుంది? అన్నది సర్వత్రా చర్చకు దారి తీస్తుంది. బాలీవుడ్ లో ప్రయాణం ఇప్పుడే మొదలు పెట్టింది. అక్కడ తాప్సీ నుంచి మంచి సపోర్ట్ దొరుకుతుంది. అలాగే కరణ్ జోహార్ లాంటి వాళ్లు అమ్మడిని ఎంకరేజ్ చేయడానికి అవకాశం ఉంది. మరి ఈ పరిచయాలు అన్నింటిని ఉపయోగించి సమంత తన నిర్మాణ సంస్థను ఎంతవరకూ ముందుకు తీసుకెళ్తుంది అన్నది చూడాలి. ఆమె సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తోన్న సమాచారం ప్రకారం ఈ మూడు పరిశ్రమల కంటెంట్ ని ప్రొడ్యూస్ చేసే ఆలోచనలోనే సమంత ఉన్నట్లు గుస గుస వినిపిస్తుంది.